నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 03, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం





2 లో..

# ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 2:** ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి రిటర్నింగ్ అధికారి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గానికి సంబంధించి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం లోకసభ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ల కొరకు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేశామన్నారు. ప్రతి హాల్లో 14 టేబుళ్లు ఏర్పాటుచేయగా, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 18 టేబుళ్లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి టేబుల్ కి ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన తెలిపారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు తనిఖీ చేసిన అధికారులు.



2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 2:**

ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉండగా, 12 లక్షల 41 వేల 135 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. 10 వేల 687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఆదివారం వరకు 430 ఇటిపిబిఎస్ ద్వారా ఓట్లు పోలయినట్లు ఆయన అన్నారు. కనిష్టంగా అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో 184 పోలింగ్ కేంద్రాలుండగా, కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో, గరిష్టంగా సత్తుపల్లి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు 290, 294 పోలింగ్ కేంద్రాలు వున్నందున 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవనున్నట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వివిప్యాట్ ల కౌంటింగ్ ర్యా%శీ%డంగా చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల మధ్య కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



2 లో..

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



2 లో..

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరణ..



**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. అంతకుముందు కలెక్టర్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.









## బచ్చోడు తండా పంచాయతీ కార్యాలయం లో ఎగరని మూడు రంగుల జెండా

- కనిపించని ఆవిర్భావ దినోత్సవం.
- ఇష్టారాజ్యంలా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి.
- మొన్న మంత్రి పర్యటనలో తమ సమస్యలు వ్యక్తం చేసిన స్థానికులు.
- పంచాయతీ కార్యదర్శుపై సిరియస్ అయిన మంత్రి.
- త్రాగు నీటి సరఫరా లేక అవస్థలు పడుతున్న స్థానిక ప్రజలు.




2 లో..

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జండాఎగురవేసి వేడుకలు నిర్వహించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్
- కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు
- ఆసుపత్రిలోని రోగులు,చిన్నపిల్లల తల్లులకు పాలు,పండ్లు పంపిణీ
- అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘన నివాళ్ళులర్పించిన రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్





సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణంలోని ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయంలో ఆధివారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు హజరైనారు. ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీస్ లో జండా ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం రింగ్ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సాధనలో అశువులు బాసిన అమరవీరులకు పుష్పాంజలి ఘటించి ,ఘన నివాళ్ళులర్పించారు.అదేవిధంగా ప్రభుత్వ వైద్య శాలలోని రోగులు,బాలింతలు,గర్భిణీలకు పాలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి మాట్లాడుతూ 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వసంతంలోకి అడుగుపెడుతున్న తెలంగాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అభివృద్ది పదంలోకి పయనించేలా చేస్తుందన్నారు.తెలంగాణ తల్లి సోనియమ్మకు తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని,విద్యార్దులు,యువకుల బలిదానాలకు చలించి,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిన తెలంగాణ తల్లి సోనియమ్మకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో బడుగు,బలహీన వర్గాలు రానున్న రోజులలో మరింత అభివృద్ది పదంలోకి పయనిస్తాయన్నారు.ఆనాటి ప్రజా ఉద్యమం అనంతరం 200 సంవత్సారాల క్రితం భారతదేశానికి బ్రిటీష్ వారి నుండి విముక్తి లభిస్తే,60 సంవత్సరాల పోరాటాలు,ఆత్మ భలిధానాలు అనంతరం 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర సిద్దించిందన్నారు.గత 10 ఏండ్లుగా పోరాడి సాధించికున్న తెలంగాణ కే.సి.ఆర్ చేతుల్లో అభాసుపాలైందని,బంగారు తెలంగాణ అన్న కే.సి.ఆర్ అప్పుల తెలంగాణాగా మార్చాడన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో త్వరలోనే రైతు రుణమాఫీ జరుగుతుందని,రైతన్నల కళ్ళలో ఆనందబాష్పాలు చూస్తామన్నారు.ఎన్నికల కోడ్ అనంతరం మరిన్ని పథకాలు ప్రజలకు అందుతాయన్నారు.అమరవీరుల ఆత్మశాంతికి 2 నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,పట్టణ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి,కంటే నాగలక్ష్మి,నాగుల్ మీరా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహరావు, చలసాని సాంబశివరావు,దొడ్డా శ్రీనివాసరావు,గాదే చెన్నారావు,పింగళి సామ్యేల్ ,కమల్ పాషా ,శివ వేణు,కల్లూరు నుండి పసుమర్తి చందర్ రావు, కొత్తూరు ప్రభాకర్ రావు,గంగిశెట్టి ప్రసాద్,రామారావు,కుమారి,రజియా, మాదురి ప్రసాద్, పూలకొట్టు మదు,ప్రైవేట్ పాఠశాలల నుండి పులి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

600 మంది కౌంటింగ్ సిబ్బంది, 600 మంది సీలింగ్, సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు, మొత్తంగా 1500 మంది కౌంటింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు 565 మంది కౌంటింగ్ ఏజెంట్లను ప్రతిపాదించినట్లు, వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్ హాల్లోకి అనుమతి లేదన్నారు. ఫలితాల వెల్లడి, సమాచారం వేగంగా చేరుటకు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఇడి లు ఏర్పాటుచేసి, ఫలితాలు ప్రదర్శించనున్నట్లు, అదేవిధంగా నగరంలోని క్రొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, వైరా బస్ స్టేషన్, సత్తుపల్లి బస్ స్టేషన్ వద్ద ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి, ఫలితాలు ఎప్పటికప్పుడు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల సంఘం ఎన్కోర్ సాఫ్ట్ వేర్ ద్వారా ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్సైట్ లో చూడవచని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రత్యేక వైద్య శిబిరం, ఫైర్ సేవలు అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు, ఏజెంట్లు ఉదయం 6 గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ లను ఉదయం 5 గంటలకు పరిశీలకులు, అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామన్నారు. ఏసీపీ, ప్రత్యేక బలగాలు కేటాయించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ తర్వాత వైరా, రూరల్, నగరంలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి, గొడవలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాలను మోహరిస్తామన్నారు. స్టాఫ్, ఏజెంట్లు, మీడియా కు ప్రవేశాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. మీడియా ప్రవేశానికి ప్రత్యేక గేట్ ఏర్పాటు చేశామన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘం చే జారిచేయబడిన అథారిటీ లెటర్స్ ఉన్నవారికి ప్రవేశం వుంటుందన్నారు. ప్రవేశం వద్ద ఫ్రిస్కింగ్ చేపడతామని, తనిఖీల అనంతరం అనుమతి ఉంటుందని, ఫోన్లు క్లోక్ రూం లో ఉంచాలన్నారు. పోస్ట్ కౌంటింగ్ గొడవలు జరిగితే, సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**–జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**



ఖమ్మం సూర్య, (మేజర్ న్యూస్):జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలభిషేకం చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...ఎందరో త్యాగాల ఫలితంగా అమ్మ సోనియమ్మ కృషి ఫలితంతో నేడు మనం తెలంగాణ పండుగ , మన తెలంగాణ రాష్ట్రం 11వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నామని అన్నారు. యావత్తు తెలంగాణ సమాజం సోనియమ్మకు రుణపడి ఉందని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. ఈ కార్యమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు,కమర్తపు మురళి ,మదూరి ప్రసాద్ రాష్ట్ర ఓబీసీసెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల యర్రం బాలగంగాధర్ తిలక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మి డి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, మారం కరుణాకర్, బి.హెచ్ రబ్బాని, ,శెట్టిరంగారావు,నగర మైనారిటీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కే అబ్బాస్ బేగ్,శంకర్ నాయక్ , దివ్యా, భిక్షపతి రాథోడ్, ఫరీద్ ఖాద్రి ,చల్లాప్రతిభారెడ్డి,బోజెడ్లసత్యనారాయన, నుకారపు వేంకటేశ్వర్లు, అబ్దుల్ రహమాన్, ఎం.డి.వై.పాషా , ఐ .ఎన్.టి.యు.సి అటో యూనియన్ అధ్యక్షులు విప్లవ కుమార్, బచ్చులకూర నాగరాజు, అంజని కుమార్,గడ్డం వెంకటయ్య, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఏలూరి రవి కుమార్, జహీర్ అలీ, జహీర్, వాసీం,తవిడబోయిన రవి , సాధు శంకర్, యాసబోయిన శ్రీశైలం,సంపటం నరసింహారావు, దోన్వాన్ వెంకటరావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు తండా పంచాయతీ కార్యాలయం లో ఎగరని మూడు రంగుల జెండా

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని అతిపెద్ద గిరిజన గ్రామమైన బచ్చోడుతండా గ్రామంలో మంచినీటి సరఫరా లేకపోవడంతో స్థానిక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.తమ సమస్యలు పంచాయతీ కార్యదర్శికీ చేప్పకుందామంటే ఎన్నడు కార్యాలయానికి రానీ పరిస్థితి ఏర్పడిందనీ. గతంలో పనిచేసిన దగ్గర కూడా ఇష్టారాజ్యంలా వ్యవహరించాడనీ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్ పై విమర్శలు వినిపిస్తున్నాయి. తనే బాస్ లా వ్యవహారిస్తున్నాడనీ, గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికీ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజలు తమ బాధను విన్నపించుకున్నారు. ఉన్నతాధికారులు ఎన్నీసార్లు ఫోన్ చేసీన పంచాయతీ కార్యదర్శికీ కనువిప్పు కలగడంలేదనీ. కళ్యాణ లక్ష్మి, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్ను, సంబంధిత సంతకాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగిన ప్రతి రోజు తాళం వేసే ఉన్నది తప్ప ఏ ఒక్కరోజు పంచాయతీ కార్యదర్శి కార్యాలయానీకీ వచ్చిన దాఖలు లేవనీ, గ్రామంలో మంచినీళ్ల సమస్యలు, డ్రైనేజీ కాలువల పరిస్థితి దయనియంగా మారిపోయిందనీ మంత్రి పోంగులేటీ శ్రీనివాస్ ముందు స్థానిక ప్రజలు తమ అవేదన వ్యక్తం చేశారు. వర్కర్లతో పనీ పని చేయించుకొని డబ్బుల కోసం ఫోన్ చేసిన స్పందించడం లేదని దినసరి కార్మికులు పత్రీక వీలేకరుల ముందు తమ అవేదనను వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాన్ని బర్తాఫ్ చేయాలని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ కీ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**ఎంపీడీవో శేషాద్రి**

ఇట్టి విషయంపై ఎంపీడీవో శేషాద్రిని వివరణ కోరగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అట్టి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామన్నారు

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు తనిఖీ చేసిన అధికారులు.



ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 2: ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్లు, టేబుళ్ల ఏర్పాట్లు, సిబ్బంది, ఏజెంట్ల ప్రవేశం తదితర ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారి, పరిశీలకులకు వివరించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూం ల నుండి కౌంటింగ్ హాల్ కి ఇవిఎం ల రవాణా కు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. సజావు కౌంటింగ్ కి అన్ని చర్యలు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జండాను ఆవిష్కరించారు. ఎంపీపీ లక్కినేని అలేఖ్య మండల అభివృద్ధి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో, ఎంఈఓ కార్యాలయంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గంట ప్రతాప్ లు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, వివిం బంజర్ ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, మాజీ సర్పంచ్ తేజవత్ తావు నాయక్, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో ఘనంగా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పదో వార్షిక ఆవిర్భావ వేడుకలు ఆదివారం మధిర లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీకృష్ణ, యన్నం కోటేశ్వరరావు, రంగా శ్రీనివాసరావు, బిట్రా ఉద్దంటయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, కోటా డేవిడ్, పగిడిపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలంగాణ దినోత్సవ వేడుకలు**

తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయమునందు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాని ఎగరవేసి కేక్ కట్ చేసి, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. తెలం గాణ సాధనలో ప్రాణాలర్పి ంచిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లోఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం**

మధిర మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించ్చి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

**సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణా ఆవిర్భావ వేడుకలు**

తెలంగాణా ఆవిర్భావ వేడుకలను సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు ఆధ్వర్యంలో మడుపల్లి అజయ్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి హాజరైజాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.









ఈసందర్బంగా బెజవాడ రవి, మాట్లాడుతూ ఎందరో అమరవీరుల బలిదానాలతో పెద్దఎత్తున తెలంగాణా ప్రజలు జరిపిన పోరాటాల ఫలితంగా కేంద్రం లోని యూ పి ఏ ప్రభుత్వం 2014 న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఆనాడు నీళ్లు నిధులు నియామక ాలు అనే నినాదంతో ఎగిసిన ఉద్యమం ఆకాంక్షల్లో ప్రధానంగాఉన్న నీళు _ నియామకాలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని అవి సాధించిన నాడే నాటి అమరవీరుల కలలు నెరవేరతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మండల కార్యవర్గ సభ్యులు ఊట్ల కామేశ్వరరావు, పంగా శేషగిరి,అన్నవరపు సత్యనారాయణ, చెరుకూరు వెంకటేశ్వర రావు, మల్లవరపు అప్పారావు, జల్లా భ్రమ్మం, గోపి, రత్తమ్మ, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జండాను ఆవిష్కరించారు. ఎంపీపీ లక్కినేని అలేఖ్య మండల అభి వృద్ధి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో, ఎంఈఓ కార్యాలయంలో ఎంపీ డీవో అన్నపూర్ణ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గంట ప్రతాప్ లు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కి లాల మోహన్ రావు, వీఎం బంజర్ ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరం జన్ గౌడ్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, మాజీ సర్పంచ్ తేజవత్ తావు నాయక్, ఎంపీడీవో,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# బి.జే.పి జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రభుత్వ లెక్చరర్ నాగేంద్రరావును ప్రేమేందర్ రెడ్డి గల్లా సత్యనారాయణ కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ,నిధులు నీళ్లు నియామకాల కోసం స్వపరిపాలన కోసం అనేకమంది బలిదానాలు చేస్తే ఏర్పడిన తెలంగాణలో అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగడం లేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి ఖమ్మం జిల్లా కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసినా అనంతరం ప్రేమేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని కుటుంబ నియంతృత్వ అహంకార పాలనతో మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకున్నదని గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తున్నట్లుగా కనపడుతున్నదని తెలంగాణ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఆకాంక్షల కనుగుణంగా పాలన చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదని ప్రేమేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు ఇచ్చిన మాట నిలుపుకోకుండాఇచ్చిన మాట నిలుపుకోకుండా తప్పించుకోవాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఉద్యమకారులకు అండగా నిలబడుతుందని ప్రజాస్వామిక తెలంగాణ కోసం బిజెపి కృషి చేస్తుందని గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర రావు,బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గెంటేల విద్యాసాగర్, కనుమార్లపూడి ఉపేందర్ ,ఈ.వి.రమేష్ జిల్లా కార్యదర్శి నున్న రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, యువ మోర్చా నాయకులు తాండ్ర వినీత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, వేల్పుల సుధాకర్, బోయినపల్లి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, యువ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, గడీల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మండల రైతులకు అందుబాటులో డిజిటల్ సేవలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే2)కారేపల్లి సోసైటీ కార్యాలయంలో మండల రైతులకు కావల్సిన డిజిటల్ సేవలు అందుబాటు లోకి తేనున్నట్లుసోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సోసైటీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరి వేసిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ..సోసైటీ ద్వారా వివిధ రకాల డిజిటల్ సేవలు అందించటానికి త్వరలో సీఎస్సీ(కామన్ సర్వీస్ సెంటర్) ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఫాన్ కార్డు పొందటం, రైతులకు కావల్సిన ఎరువులు,వివిధ బ్యాంకులకు సంబంధించి లావాదేవీలు చేయటం వంటి అనేక సేవలు అందించటం జరుగుతుం దన్నారు.రైతులకు నిత్యం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా పాలకవర్గం చర్యలు తీసుకుందన్నారు .జనుము,వరి విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సింగరేణి(కారేపల్లి)సోసైటీ ద్వారా రైతులకు 19.30 కోట్లరుణాలు అందించటం జరిగిందన్నారు. రైతు సోదరులు తప్పని సరిగా తమ రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా ప్రభుత్వ ఇచ్చిన రుణమాఫీ పైకం తీసుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్,డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్,తోటకూరి రాంబాబు,మర్సకట్ల రోషయ్య,కొత్తూరి రామారావు,దేగల ఉపేందర్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు,రైతులు దుగ్గినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**- వాహనాలు సీజ్**

**- కేసు నుండి తప్పించాలంటూ పెద్దలకు వేడుకోలు**

**- గత కొన్ని ఏండ్లుగా పేకాట నడుపుతున్నట్లు సమాచారం**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో ఓ ప్రదేశాన్ని అడ్డాగా చేసుకుని పేకాట స్థావరం నడుపుతుండగా , శనివారం రాత్రి పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు మెరుపు దాడి చేసి సుమారు 11 మంది పెద్దలను అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి వాహనాలు, సెల్ ఫోన్లు, రూ. 30 వేల నగదు స్వాధీన పరుచుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కె. మల్లికార్జునరావు అనే వ్యక్తి గత కొంత కాలంగా పేకాట స్థావరం నడుపుతున్నట్లు,ఆయనతో పాటు మరో పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# నాటి నుండి నేటి వరకు అయనంటేనే అభిమానం

-కష్టసుఖాలలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో..
-జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..
విడదీయరాని బంధం...













దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ ) – ఎంతో గొప్ప రాజకీయ చరిత్ర కలిగిన, ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఎంతో విడదీయరాని బంధం కలిగిన ఉన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితం మొదలుపెట్టిన తరువాత ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజకీయాలలోకి వచ్చి ఆయన బాటలోనే నడిచి నాటి నుండి ఆయన ముఖ్య అనుచరుడిగా తుమ్మల కష్టసుఖాలలో పైడి ఉన్నారు.. తుమ్మల రాజకీయ ఎదుగుదలలో ఆయన గెలుపు ప్రతి మెట్టులో ఈ ప్రాంతం నుండి కీలక పాత్ర పోషించిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నాటినుండి నేటి వరకు తుమ్మల అంటే ప్రత్యేక అభిమానం కలిగి ఉన్నారు. మంత్రి తుమ్మల ఆదేశాలను శిరసా వహించి ప్రజల సమస్యల పరిష్కారాలకు శ్రమించి తుమ్మల బాటలో నడిచిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నేడు రాజకీయ అనూహ్య పరిణామాలకు తలను ఒగ్గి విధి ఆడిన వింత నాటకంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు హృదయానికి చేరువైనా.. మనిషి దూరంగా ఉంటూ మనోవేదనను అనుభవిస్తూ మధుర స్మృతులను నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికై తుమ్మల కుడి భుజంగా ముందుకు సాగుతున్నారు. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటామో తెలియని నేటి రాజకీయాలలో ఏ సమస్యను పరిష్కరించిన మంత్రివర్యులు తుమ్మల బ్రాండ్ గా జడ్పిటిసి పైడి ప్రజలకు చేరువవుతున్నారు...నాటి నుండి నేటి వరకు అందరూ కలిసి పనిచేసిన వ్యక్తులు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు లేని లోటు ఆయన మిత్రులలో కనిపిస్తూనే ఉంది. ఎటువంటి ఎన్నికలు వచ్చినా తుమ్మల ఆదేశాలను శిరసా వహించి ఆయన ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ అభ్యర్థులు గెలుపుకై నిత్యం కృషిచేసి తుమ్మల మాటే ఆయన బాటగా ముందుకు సాగారు. జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నేడు మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రత్యేక స్థానం కలిగి నిత్యం ప్రజలలో ఉంటూ మంత్రివర్యులు తుమ్మల నేర్పిన రాజకీయ బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధన కోసం నేటి వరకు తపిస్తూనే ఉన్నారు. మండలంలో ఇప్పటివరకు కొన్ని గ్రామపంచాయతీలు జడ్పిటిసి పైడి..కను అనుసంధానంలోనే నడుస్తున్నాయంటే ఆశ్చర్యం అవసరం లేదు.ఆ గ్రామపంచాయతీలలో ఎవరికి ఏ కష్టం కలిగినా అక్కున చేర్చుకొని నేనున్నానంటూ భరోసా కలిగించే ఏకైక నాయకుడు... ప్రజా బాంధవుడు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తాను ఏమి చేసినా... తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెట్టిన రాజకీయ భిక్షతోనే ప్రజాసేవ చేస్తున్నానంటూ ఆయన తెలపడం గమనార్హం. ఆయనకు కీడు చేసిన వ్యక్తిని కూడా ప్రేమించే మనస్తత్వం కలిగిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో నాటి సామాన్య కార్యకర్త నుండి నేటి జడ్పిటిసి వరకు ఎన్నో పదవులను ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా క్షేత్రంలో ప్రజలముందు అభివృద్ధి కోసం శ్రమించానని తెలిపారు. నిత్యం ప్రజలలో ఉండడానికి తన చిన్ననాటి స్నేహితులను, ఆదరించిన స్వగ్రామమైన అంకం పాలెం నుండి మండల కేంద్రానికి తరలివచ్చిన రోజులను గుర్తు చేసుకున్నారు..ఈ క్రమంలోనే ఆయన తుది శ్వాస వరకు మంత్రి తుమ్మల అనుచరుడిగా రాజకీయ జీవితం గడుపుతానని.. ఆయన చూపిన రాజకీయ భిక్షతోనే జీవితం కొనసాగుతుందన్నారు. ఈ దిశలోనే జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఏకైక పుత్రుడు పైడి సాయికుమార్ తన తండ్రి రాజకీయ గురువు అయిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడుగుజాడల్లో ప్రజాసేవకు అంకితం అవుతానని పైడి సాయి తెలిపారు. ఏది ఏమైనా గతంలో అన్ని విధాల మండలాన్ని అభివృద్ధి చేసిన రాజకీయ నాయకులంతా ఒక తాటిపై ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కలసి రావాలని కోరుకుందాం...

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ- ప్రైవేట్ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై చంద్రశేఖర్,అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట రైతు వేదికలలో ఏఈఓలు ప్రశాంత్, సంధ్య, గుంపెన సొసైటీలో అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, పంచాయితీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ సబ్నా, తహశీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంఈఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, పెంట్లం విద్యుత్ సబ్స్టేషన్లో ఏఈ సాయి తరుణ్, డిసిసిబి బ్యాంకులో మేనేజర్ మమత, ఎర్రగుంట పిహెచ్సిలో వైద్యాధికారి ప్రియాంక, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండా ఎగరేసిన మండల అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పునస్కరించుకొని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, కేశబోయిన నరసింహారావు, సంకా శంకర్, గాదె శివప్రసాద్, ఎస్కే అన్వర్, బుంగా శ్రీను, ఎస్కే ఇమ్రాన్, సిహెచ్ లక్ష్మన్, సిహెచ్ రాములు, సిహెచ్ మనోహర్, కడియాల పుల్లయ్య, బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి




**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోచ్చవాన్ని పురస్కరించుకొని బస్టాండు సెంటరులోని అమరవీరుల స్తూపం వద్ద 1969 ఉద్యమకారులతో కలిసి అమరవీరులకు నివాళు లర్పించారు. నాటి వుద్యంలో పాల్గొన్న పలువురిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వివక్షతకు గురవుతున్న తెలంగాణలో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు, నాడు ఉద్యమంలేకుంటే తెలంగాణ రాష్ట్రము ఏర్పడేదే కాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి భీజం పోసిన నాటి ఉద్యమకారులని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పెన్షన్, గృహవసతి, రైతులు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మ్యాథ్యూస్, కందుకూరి మదనయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛాయుత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుదాం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావోత్సవాలు**





కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) - పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో అయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో, నేటి తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మృతిచెందిన అమరులకు ఘననివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పాలన సాగిందని అన్నారు. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగిందన్నారు, ప్రజాస్వామ్యం ఖూనీనిచేయబడిందని, పరిస్థితిల్లో మార్పురాకుంటే ఉద్యమాలే ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి స్వరాష్ట్రంకోసం జరిగిన పోరులో అగ్రభాగాన నిలిచింది సిపిఐనేనని, ఉద్యమాన్ని తారాస్థాయికి చేర్చి ప్రజల్లో, కేంద్రంలో కదలిక తెచ్చింది సిపిఐనేనన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో ఆ ఉద్యమ ఫలాలను ప్రజల దరిచేర్చే విధంగా ఉద్యమాలతో ప్రభుత్వాలపై వత్తిడి చేసే భాద్యతను సిపిఐ స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, నాయకులు నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, కాటూరి రాము, లక్ష్మీనారాయణ, పుణ్ణంసింగ్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



అల్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండలపరిదిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం జాతీయ పథకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మంజు భార్గవి, జడ్పిటిసి హనుమంతరావు, వైస్ ఎంపీపీ ఎల్లయ్య, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఆళ్లపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శకుంతల, మర్కోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బత్తిన శ్రీనివాసరావు, ఐకెపి, విద్యుత్ శాఖ వైద్యశాఖలో డాక్టర్ రేవంత్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రతీష్, పోలీస్ సిబ్బంది శాఖ, పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, రాయపాడు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనూష, హై స్కూల్, మండలంలో అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా పతాకావిష్కరణ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు అధికారులు, గ్రామ ప్రజలు మండల పరిషత్‌లో మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేట లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

**- రెప రెప లాడిన మువ్వన్నెల జండా...**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎందరో త్యాగమూర్తుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ అధికార కార్యాలయాలలో అధికారులు, తెలంగాణ వాదులు...జెండా ఆవిష్కరణలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిసిసి కార్యాలయంలో జిసిసి మేనేజర్ సుగ్గల నరసింహారావు, డిసిసిబి కార్యాలయంలో చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మణిదీప్, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. సాయి కిషోర్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చందా నరేష్, జ్యుడీషియల్ కోర్టులో జడ్జి రామారావు, లు జాతీయ జెండాలు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం,సూర్య (మజార్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యచందన వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

**- తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్**

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానం లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులుకు ,సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.సంఘ విద్రోహక శక్తుల పట్ల కఠినంగా ఉంటూ,సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ,ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు.అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహార్,ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సత్యనారాయణ, ముత్యం రమేష్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వరరావు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎంటీవీ రిపోర్టర్ పై దాడి హేయమైన చర్య

**-దాడికి పాలపడ్డ వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి**
**-భార్య ప్రభుత్వ ఉద్యోగి.....**
**- భర్తకి మీసేవ నిర్వాహణ అధికారం ఎలా సాధ్యమౌతుందా?**
**- మీసేవ పర్మిషన్ ఎక్కడ? నడిపేది ఎక్కడ?**
**- ఒకే మీసేవ పర్మిషన్ తో రెండు సెంటర్ల నిర్వహణ!**
**-భద్రాచలం డివిజన్ ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సోందే మల్లు దొర...**



భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్)- సమాజంలో తప్పు జరుగుతుంటే, సమాజం పట్ల కొంత అవగాహన ఉన్న వ్యక్తులు తప్పులను ఎత్తిచూపితే దాడులు చేయడం ఈ మధ్య పరిపాటిగా మారింది. ప్రశ్నించిన పాపానికి భద్రాచలం పట్టణంలో హెచ్ ఎం టీవీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా పనిచేస్తున్న తమ్మల్ల రాజేష్ కుమార్ దళితడు పై చేతన మీసేవ సెంటర్ నిర్వాహకుడు. విచక్షణారహితంగా పట్టపగలే తమ్మల్ల రాజేష్ పై దాడికి పాల్పడి హత్య ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసి సంక్షేమ పరిషత్తు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు మల్లు దొర అన్నారు.భద్రాచలం పట్టణ శివారులోని రాజుపేట సెంటర్ కాలనీ నందు నిర్వహించాల్సిన చేతన మీసేవ కేంద్రాన్ని భద్రాచలం పట్టణం నడి బొడ్డున అంబేద్కర్ సెంటర్ నందు గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని,ప్రభుత్వ ఆధీనంలో నడిచే మీసేవ కేంద్రం తమ ఇష్టానురాజ్యంగా నడుపుతున్నారని గతంలో అనేకమార్లు ఫిర్యాదులు వచ్చిన సంఘటనలు కూడ ఉన్నాయని, ఆయన తెలిపారు.గత మూడు రోజుల క్రితం శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో చేతన మీసేవ కేంద్రంమూసి ఉండడం గమనించిన తమ్మల రాజేష్ సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.అదే విషయమై సోషల్ మీడియా వేదికగా అధికారులకు తెలియజేయడం జరిగిందని,ఇట్టి విషయమై హెచ్ఎంటి రిపోర్టరు తమల రాజేష్ పై కక్ష పెంచుకున్న మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ భూక్య విధి నిర్వహణలో భాగంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కొరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బైట్ (వాయిస్) తీసుకొనుచున్నరాజేష్ పై ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఆ ప్రాంతానికి చేరుకున్న రంజిత్ విచక్షణారహితంగా అతనిపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించడ %శీ% సరైనది కాదని అన్నారు.రంజిత్ ప్రమాదం నుంచి రాజేష్ తప్పించుకొని అక్కడనుంచి పట్టణ పోలీస్ స్టేషన్ కి వెళ్ళుచుండగా రెండోసారి రాజేష్ ని వెంబడించి మోటార్ సైకిల్ అడ్డగించి చట్టాన్ని చేతులకు తీసుకొని రోడ్డుపై న బట్టలు చింపి, రక్తం వచ్చేలా తలపై బలంగా కొట్టి దాడి చేయడము హేయమైన చర్య అని అన్నారు.సమాజంలో తప్పు జరిగితే కొంత చైతన్యవంతుడిగా, రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేష్ మీ సేవ కేంద్రం తెరువలేదని చెప్పడం తప్పా? అని ప్రశ్నించారు.విధి నిర్వహణలో ఉన్న దళిత రిపోర్టర్ పై అమానుషం గా రక్తం వచ్చేలా దాడి చేసి హత్య ప్రయత్నం నకు పాల్పడిన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో,ఎస్ ఆర్ టి వి రిపోర్టర్ తురస చంటి, సతీష్, కృష్ణ బాబు, కనకరాజు తదితరులుపాల్గొన్నారు.

## పేదల పెన్నిధి,కార్మిక పక్షపాతి పర్సా సత్యనారాయణ.- సీపీఎం.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)సీపీఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పర్స సత్యనారాయణ శత జయంతి సందర్భంగా సీపీఎం పార్టీ ఆఫీసు ఏలూరి భవన్ లో ఆదివారం సిపిఎం పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ పర్సా సత్యనారాయణ సింగరేణి సంస్థ లో గుమాస్తా గా చేరి కార్మిక సమస్యలపై పోరాటాలు చెసే వారని,స్వాతంత్ర సంగ్రామం,తెలంగాణ రైతాంగ పోరాటం లో నైజాం సర్కారుకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాడి జైలు కెళ్ళారని,ఎమర్జెన్సీ కాలంలో కూడా జైలు జీవితం గడిపారని, ఎం ఎల్ ఏ గా అసెంబ్లీలో సైతం ప్రజా సమస్యలపై అవగాహన తో గళమెత్తే వారని అన్నారు. అనేక అవకాశాలు ఉన్నప్పటికీ సాధారణ మైన జీవితం గడిపారని,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా చాలా కాలం పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉదృతం చెయ్యటమే పర్సా కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేటి కిరణ్ కుమార్,మన్యం మోహన్ రావు , సీహెచ్ శ్రీనివాస్ ,సంతోష,వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పదేండ్ల పండుగ



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మరమ్మతులు చేసిన లైబ్రరీహాలును పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మన భాష, యాస కోసం, సంస్కృతి కోసం,మన స్వయం పరిపాలన అధికారం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన న్యాయవాద మిత్రులకు ప్రచార సాధనాల ద్వారా ఉద్యమాలకు ఊపిరి పోసిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన పోలీసు వారికి సకలజనుల సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముప్పది సంవత్సరాలు న్యాయవాది వృత్తిలో అనుభవం కలిగిన న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గొల్లపూడి భానుమతి, బత్తుల రామారావు, కే సాయి శ్రీ,వి.శివ నాయక్, లా ఆఫీసర్లు ఏపూరి బాబురావు,పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, పివిడి లక్ష్మి, ఏం విశ్వశాంతి, ఎన్ లావణ్య, బార్ కార్యదర్శి ఎమ్. ఎస్. ఆర్.రవి చంద్ర , సీనియర్ న్యాయవాదులు పలివెల సాంబశివరావు, పలివెల గణేష్ బాబు, రేపాక వెంకటరత్నం, అత్తులూరి మనోరమ, వి.వి.సుధాకర్ రావు, గాజుల రామమూర్తి,సూరసాని విజయభాస్కర్ రెడ్డి, మనుబోతుల సత్యనారాయణ దొడ్డ సమంత్,హరి, మారపాక రమేష్,మేకల దేవేందర్, అంకుష్ పాషా, ఎస్. డి.జియా,డి రవికుమార్,చీరాల విజయ్ కుమార్ , న్యాయశాఖ సిబ్బంది రామిశెట్టి రమేష్, ఈ కోర్ట్ నరేష్ ,నిమ్మల మల్లికార్జున్ , న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)- రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సందర్భంగా తహాశీల్దార్ నాగభవాని, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ మౌనిక, టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సీఐ టీ.సురేష్, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు లక్కినేని సురేందర్రావు, కేవోసీలో పీవో వి.శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పదో ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 36 గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమ్మానుయేల్, గుండాల పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్, ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీపీ ముక్తి సత్యం, సహకార సంఘం కార్యాలయంలో సీఈవో రాంబాబు, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు మనీష్ రెడ్డి, వివేకవర్ధిని డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం జాతీయ జెండా ఆవిష్కరించారు. వీరితోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు.

## పట్వారి గూడెంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు వాసం శ్రీను..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వాసం శ్రీనివాసరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఉద్యమకారులను స్మరించుకుంటూ అమరవీరుల త్యాగాలను నెమరు వేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక, క్రీడారంగాలపై ద్రుష్టి సారించాలి





**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**-కేఎఫ్ఏఏ ఆధ్వర్యంలో ఉల్లాసంగా నృత్య పోటీలు**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థులు, యూవకులు చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడారంగాలపై దృష్టి సారించి సమాజం ప్రేత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం కొత్తగూడెం ఫిల్మ్ యాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటుచేసిన అండర్ 25 ఉమ్మడి జిల్లా స్థాయి నృత్య పోటీలను జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కళాకారులకు కొదువలేదని, జాతీయ, అంతర్జాతీయ రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టారని, మరింతగా ప్రోత్సహిస్తే అన్నిరంగాల్లో జిల్లాకు తగిన గుర్తింపు తెస్తారని, ఆ వైపుగా ప్రతిఒక్కరం కృషిచేయాలని కోరారు. పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా సాంస్కృతిక, క్రీడా రంగాలవైపు వారిపిల్లలను ప్రోత్సహించాలని తల్లిదండులకు, విద్యాసంస్థలకు అయన సూచించారు. విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు కేఎఫ్ఏఏ ముందుకురావడం అభినందనీయమని, వీరికి అన్నివిధాలా సహారాలు అందిస్తామని, ఇలాంటి పోటీలు విద్యార్థులు, యూవకుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభురాజ్, కొచ్చెర్ల జోసెఫ్, వినయ్, భవాని, శ్రీలక్ష్మి, ప్రసాద్, శ్యామ్, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, దుర్గ, అరుణ్, పుష్కల్ తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రమైన బూర్గంపాడు బస్టాండ్ సెంటర్లో మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులని తలుచుకుంటూ తెలంగాణ ఉద్యమం జరిగిన రోజుల్లో నిర్బంధాలను గుర్తు చేసుకోవడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఇన్చార్జి పోడియం నరేంద్ర ,మండల అధ్యక్షుడు బాగి వెంకట్రావు గౌరవ అధ్యక్షులు తోడేటి సత్యనారాయణ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ ,తెలంగాణ మలిదశ సీనియర్ ఉద్యమకారులు కొక్కొండ ప్రసాద్ పారుపల్లి శ్రీనివాసు, శ్రీపాద రవికుమార్, దాసరి సాంబ, తన్నీరు వెంకటేశ్వర్లు, ధారా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో జాతీయ పతాకం ఆవిష్కరించి , రాష్ట్ర%శీ% ఏర్పడానికి అమర వీరుల తాగ్యలను గుర్తు చేసుకొని వారికీ ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, మండల ఎంపీపీ బానోత్ మౌనిక, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్,ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నరసయ్య,మహిళా మండల అధ్యక్షురాలు కోరం మహాలక్ష్మి, మహిళా జిల్లా ఉప అధ్యక్షురాలు బండ్ల రజిని,జిల్లా నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్,బానోత్ శంకర్,మధు రెడ్డి,బండ్ల శ్రీనివాస్ రావు , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉదయ్,పోషలు , జలా మురళి,ఎండీ అఫ్రోజ్, రామదాస్,బానోత్ రవి, సర్దార్ నాయక్,ధర్మ నాయక్, బొడ్డు అశోక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఉద్యమ నాయకులు సిలువేరి సత్యనారాయణ, దేవిలాల్ జాతీయ జెండాను ఎగరవేసి భారత రాష్ట్ర సమితి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ మరియు బిఆర్ ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ఆరు నెలలకి 24 గంటలు కరెంటు ఇచ్చిచరిత్ర లో నిలిచారని, అదేవిధంగా మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని, ఈ ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రతి కార్యకర్త పోరాడాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మూరు?డని, దశాబ్ది ఉత్సవాలను కేవలం ఒక్క రోజుకే పరిమితం చేశారుచేశారని అన్నారు.రాష్ట్ర ఆవిర్భావం జరిగి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మా పార్టీ తరఫున, 60 లక్షల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన వారందరికీ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.2001లో మలి దశ ఉద్యమంతో కొత్త విప్లవాన్ని సృష్టించి, చరిత్రను మలుపు తిప్పి, తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను పురుడు పోసినది కేసీఆర్ అని వారన్నారు. కెసిఆర్ కు ఉద్యమంలో సహకరించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,న్యాయవాదులు, జర్నలిస్టులు,యువకులు అందరికీ సబ్బండ వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రవల్లి కృష్ణయ్య, ఎండి కాజా పాషా, దేరంగుల పోశం, అజ్మీరబావు సింగ్.ఆదూరి రవి.సురేష్ సాహూ.హరి ప్రసాద్ యాదవ్.చోట మియా, ఎస్కే కాజా, బండి.రమేష్,జాన్ బాబు, తేజావత్ రవి నాయక్, కామురుద్దీన్ పట్టణప్రధాన కార్యదర్శి. పరుచూరి వెంకటేశ్వరరావు, పట్టణ కమిటీ నాయకులు.పివి కృష్ణారావు, బాస శీను. అబ్దుల్ నబీ,గిన్నారపు రాజేష్,రాచపల్లి శ్రీను,సర్దార్,లలిత్ పాసి,నెమలి నిఖిల్, పాలడుబి రాజశేఖర్, సంద ప్రవీణ్, కడకంచి వీరస్వామి, ఎస్కే ఇమ్రాన్,గడ్డి శీను, కుక్క రాము, రామ్ లాల్ పాసి,పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కొక్కు సరిత. గంద్రతి చంద్రావతి, నారాయణమ్మ, భవాని, మున్సిపల్ 2 వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, 6 వార్డు కౌన్సిలర్ తోట లలిత శారద,7వ వార్డు కౌన్సిలర్ సామల మాధవి, 11వ వార్డు కౌన్సిలర్ జెకె శీను, 12వ వార్డు కౌన్సిలర్ సిలువేరి అనిత, 13వ వార్డు కౌన్సిలర్ కడగంచి పద్మ, 14వ వార్డు కౌన్సిలర్ సంద ప్రవీణ్, 15వ వార్డు చీవల సుజాత, 18 వార్డు కౌన్సిలర్ కాబోలు స్వాతి, 24 వ వార్డు కౌన్సిలర్ తార తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం సదస్సు జయప్రదం చేయండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 9న కొత్తగూడెంలో జరిగే ఆలిండియా ట్రైబల్ ఫోరం రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో టేకులపల్లి లో కరపత్రాలతో ఆదివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం గొగ్గేల బుచ్చయ్య మాట్లాడారు. ఆదివాసీలకు మూలాధారమైన అడవిని కార్పోరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాకట్టు పెడుతున్నాయని అడవుల నుంచి ఆదివాసీలను గెంటివేయడం కోసం కార్పోరేట్ శక్తులతో మిలాకత్ అయి 89ల రకాల ఖనిజ సంపదలను దోచుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వారన్నారు.అడవి అంటేనే ఆదివాసీలని ఆదివాసిలు అంటేనే అడవిని అలాంటి అడవుల నుండి ఆదివాసీలను దూరం చేస్తున్నారని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తన బలగాలతో ఆదివాసి గ్రామాల నుండి తరిమేయడం కోసం అనేక దాడులు చేపిస్తుందని వారన్నారు. నక్సల్స్ పేరుతో కాల్పులు కూడా జరుపుతు అనేకమంది పొట్టన పెట్టుకున్నారని వారు అన్నారు.నూతన ఆటవి సంరక్షణ నియమాలు 2022 పేరుతో కొత్త చట్టాలను తీసుకొచ్చి పీసా,అటవీ హక్కుల చట్టం,1/70 చట్టం లాంటివి తుంగలో తొక్కి ఆదివాసులను అడవుల నుండి గెంటివేస్తున్నారని వారన్నారు.మరోపక్క భూమిలేని పేద వారందరూ పోడు భూమి సాగు చేసుకుంటే ఆ భూములకు పట్టాలు ఇవ్వకుండా ఫారెస్ట్ వారితో ట్రెంచ్ లు వేసి వారిని నిరాశ్రయులుగా మార్చి వేస్తున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా ఈ నూతన ఆటవి సంరక్షణ నియమాలను రద్దు చేయాలని అడవి పై ఆదివాసీలకు హక్కులు కల్పించాలని వారు అన్నారు.ఆదివాసి హక్కుల కోసం అనేకమంది అమరవీరులు తమ ప్రాణాలు ఇచ్చారని వారిని స్మరిస్తూ వారి ఆశయాల సాధనలో భాగంగా జూన్ 9న కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో గోగ్గేల చిన్న రాములు,పూనెం మల్లేష్,చింత కోటయ్య,వజ్జ సమ్మయ్య,భోగా కోటయ్య,కల్తీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ మూర్తిని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గతంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గంగారం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. గత నెల రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని గంగారంలోని ఆయన నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, చిన్న శెట్టి యుగంధర్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిన్నశెట్టి సత్యనారాయణ, చెక్కిరాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – టియుడబ్ల్యూజే 143 టిజెఎఫ్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమాల్లో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారు చేసిన ప్రాణత్యాగాలను గుర్తుచేసుకొని పూల మాలలతో అమరవీరుల స్థూపాన్ని అలంకరించుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని యూనియన్ సభ్యులంతా రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఉద్యమా ప్రస్థానం మొదలైన పాల్వంచ బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్థూపన్ని అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద జై తెలంగాణ అంటూ నినాదాలు చేసారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో పాల్వంచలో జరిగినటువంటి పోరాటాల గ్యాలరీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, వట్టి కొండా రవి, సీమకుర్తి రామకృష్ణ,పాపారావు, కాకటి బాబు,బండ్ల నరేష్, మొగిలి. రాజ్ కుమార్ తాండ్ర, గాలి శ్రీకాంత్ , జంపన్న,రాందాస్ నాయక్, లింగయ్య శివ, క్రాంతి, సత్య, తదితర పాత్రికేయులు, టియుడబ్ల్యూజే 143 టిజెఎఫ్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ ఆవిర్భావదినోత్సవంలో పాల్గొన్న ముళ్ళపూడి..





దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారులుకు ప్రత్యేక ఆహ్వానం అందించిన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు పోలీసు లాటిల రుచిని చవిచూసిన నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఆవిర్భావ దినోత్సవంలో ఉద్యమ జేఏసీ నాయకులు మల్లెల రామనాథం ఆధ్వర్యంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవాన్ని అందుకున్నారు. ఈ గ్రామంలోనే తెలంగాణ ఉద్యమాలలో పాల్గొని మండల గౌరవాన్ని రాజధానిలో కీర్తింప చేశారు.

## జగిత్యాల గ్యాంగ్.. కొత్తగూడెంలో స్వింగ్..

**-ప్రేమ జంట పై అమ్మాయి తల్లిదండ్రుల దాడి**

**-ప్రాణ భయంతో పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట**

**-సినీ ఫక్కిలో చోటు చేసుకున్న సంఘటన**

**- అమ్మాయిని నీకు సిగ్గుందా అంటున్న వన్ -టౌన్ సిఐ కరుణాకర్**

కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్) – కూతురిపై ఉన్న ప్రేమను చంపుకోలేక ప్రేమించిన అబ్బాయి ఇంటిపై కుటుంబ సభ్యులు కలసి దాడి చేసిన సంఘటన పాత కొత్తగూడెంలో ఆదివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలకి చెందిన సాహిత్య, కొత్తగూడెంకి చెందిన శివశంకర్ కొంతకాలంగా ప్రేమించుకుని మార్చి నెలలో పెద్దలను కాదని ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమించిన అబ్బాయి ఇంటిపై అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు దాడి చేయడం జరిగిందని ఏరియా వాసులు తెలిపారు. విచక్షణ రహితంగా ఇంట్లో వస్తువులను చెల్లాచెదురుగా చేసి ఇంట్లో ఉన్నటువంటి మారణాయుధాలను అందిపుచ్చుకొని, కులాన్ని దూషిస్తూ తమ పై దాడి చేశారని ప్రేమ జంట తెలిపారు. గాయపడిన సాహిత్య, శివశంకర్ ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. మేజర్లమైన తమ పై జాలి పడాల్సిన ఒకటవ పట్టణ సిఐ కరుణాకర్ దురుసుగా ప్రవర్తిస్తూ నీ తల్లిదండ్రులను బాధ పెడతావా అంటు తనపై మానసికంగా మాటలతో హింసించారని అమ్మాయి వాపోయింది. కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చిన తమ పై సీఐ ప్రవర్తించిన తీరును మానసికంగా కలచివేసిందని మహిళలకు పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న అన్యాయాలను పట్టించుకునే వారు లేక ఇబ్బంది పడుతున్నామని అమ్మాయి తెలిపింది. న్యాయం కోసం వచ్చిన తనను నీకు సిగ్గుందా అనే పదాలను ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది . ఉదయం 10 గంటలకు వచ్చిన తాము సాయంత్రం 6: 00 గడిచిన మా యొక్క ఫిర్యాదును తీసుకోకపోగా తమను అవమానించడం బాధ కలిగిందన్నారు. ప్రజలను కాపాడాల్సిన పోలీసులే ప్రజలపై వివక్షతను చూపడం ఏంటని అబ్బాయి తరఫున కుటుంబ సభ్యులు, బంధువులు వాపోతున్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ప్రవర్తించిన సిఐ కరుణాకర్ తీరును ఎండగట్టాలంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళా సంఘం పేర్కొన్నారు. దీనిపై మహిళా సంఘాలు సిఐ కరుణాకర్ పై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం జిల్లా డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు జే బీ శౌరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజలందరూ రుణపడి ఉండాలన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ అధికారంలో వచ్చిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ సురేష్ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు షేక్ షబానా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంటే శ్రీను,షేక్ షకీల్, కళ్లెం నరసింహారావు, టెంట్ హౌస్ బాబు, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, నయీమ్, కొత్తగూడెం టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ పరుగు






ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో తెలంగాణ పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగదంబ సెంటర్ నుండి సింగరేణి కాలరీస్ హై స్కూల్ గ్రౌండ్ వరకు ఈ పరుగు విజయవంతమైంది. సింగరేణి హై స్కూల్ విద్యార్థులు మేళ తాళాలు వాయించగా, ప్రత్యేకంగా రప్పించిన కోయ దొరల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. జనరల్ మేనేజర్ తో పాటు ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు కోయదొరలతో పాటు నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, పర్సనల్ మేనేజర్ జీవీ మోహన్ రావు, ఓసి ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, ఏజీ ఎం మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం కోల్పోయింది

**–కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్**




కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణి నిర్లక్ష్యం వలన ఒక నిండు ప్రాణం కోల్పోవడం జరిగిందని కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుడు ఎండ తీవ్రతను తట్టుకోలేక వడదెబ్బ తగిలి డ్యూటీ సమయంలో మరణించడం జరిగింది. ఈ ఎండాకాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకే టైమింగ్స్ మార్చినప్పటికీ కొత్తగూడెం ఏరియాలో సివిక్ వాటర్ సప్లై లో ఉన్నటువంటి సింగరేణి అధికారులు మాత్రం టైమింగ్స్ మార్చకపోవడం వలన ఒక నిండు ప్రాణం కోల్పోవడం జరిగిందన్నారు. కొత్తగూడెం ఏరియా సివిక్ వాటర్ సప్లై లో పనిచేస్తున్నటువంటి అంతడుపుల శంకర్ అనే కార్మికుడు మే 30 వ తేదీన ఎండ దెబ్బ తగలడం వల్ల డ్యూటీ సమయంలోనే మెయిన్ హాస్పిటల్ కి తరలించడం అనంతరం తాను మరణించడం జరిగింది. కావున దీని మీద సమగ్ర విచారణ జరిపించి, బాధ్యుల పై చర్య తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరుగుతుంది. చనిపోయినటువంటి కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు.

# భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.భద్రాచలం ఐటిడిఏ, సబ్ కలెక్టర్ కార్యాలయం ,ఏఎస్పి కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు.తెలంగాణ దశాబ్దాల ఉత్సవాల సందర్భంగా సందేశం అందించిన పిఓ అమరవీరులకు ప్రత్యేక నివాళులర్పించారు. తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో ఆటంకాలు ఎదురైనా ప్రజల పోరాటపటిమ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల కల సహకారమే తెలంగాణ ప్రజలకు ఆకాంక్షా అని ఆయన అన్నారు. ముందుగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన ప్రసంగించారు. సుదీర్ఘ పోరాటాలు ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణను 29వ రాష్ట్రంగా ఏర్పడిందని పది వసంతాలు పూర్తి



చేసుకొని 11 వసంతాలు చేరుకోవడం జరిగిందని అన్నారు.ఆదివారం ఐటిడిఏ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు గౌరవ వందనాలు స్వీకరించి అమరవీరుల స్తూపంకు నివాళులర్పించి తెలంగాణ తల్లి విగ్రహంకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ గీతాలాపన చేసి ఐటిఐ యూనిట్ అధికారులకు సిబ్బందికి జాతీయ పతాక ఆవిష్కరణకు వచ్చిన వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సాంస్కృతి సంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశయంతో విద్యా ,వైద్యం, ఇంజనీరింగ్ ,వ్యవసాయం, మౌలిక వసతులు, సాగునీరు, త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సహాయక ప్రాజెక్టు అధికారి జనరల్ డివిడి రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ ,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,ఏడీఎంహెచ్వో భాస్కర్, ఎస్ ఓసురేష్ బాబు, హెచ్ ఎన్ టి సి అశోక్ ,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటీడీఓ నరసింహారావు, పవర్ మునీర్ భాష ,అగ్రికల్చర్ ఏడి భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)-ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇస్తే వచ్చింది కాదని, 12వందల మంది విద్యార్థులు బలిదానాల అర్పించి పోరాడితే తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష సాకార కల నెరవేరిందని బిఆర్ఎస్ పార్టీ బద్రాచలం నియోజకవర్గం నాయకులు రావులపల్లి రాంప్రసాద్, రామకృష్ణ ,అకోజు సునీల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో భద్రాచలం టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు ఆకోజ్ సునీల్ కుమారు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈనేపథ్యంలో భద్రాచలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జాతీయ పతాకాన్ని భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ చేతుల మీదుగా ఎగురవేసారు. ముందుగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ క్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.అనంతరం, రావులపల్లి మాట్లాడుతూ, పదేళ్ల గులాబీ పార్టీ నేత కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిందని, విద్యార్థుల ప్రాణత్యాగాలు పోరాటాల ఫలితమే ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పోరాటం సాగించి తెలంగాణ ప్రజల కల నెరవేర్చాలనిఆయన అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని చెప్పడం చూస్తుంటే విడ్డూరంగా ఉంది వేలాదిమంది తెలంగాణ బిడ్డలు పోరాటం చేస్తే ఢిల్లీ పీఠం కదిలి కాంగ్రెస్ దిగివచ్చి తెలంగాణ ఇచ్చిందని అంతేగాని తెలంగాణ మీద ప్రేమతో ఎటువంటి పోరాటం లేకుండా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.ఉద్యమంలో వేలాది మంది బిడ్డలను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆరోపించారు. గులాబీ పార్టీకి పదవులు శాశ్వతం కాదని చివరి వరకు తెలంగాణ రక్షణ కవచం గా తెలంగాణ ప్రజలకు గులాబీ జెండా అండగా ఉందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే విధంగా నేటి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోల రాజు, తుమ్మలపల్లి గణేష్, రేపాక పూర్ణచందర్రావు, పిడిసిరి శ్రీనివాసరావు, నరసింహులు, జంజం పట్టాభి, లంకపల్లి విశ్వనాథ్ ,ఇమామ్, కాసిం, అంబటి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) - భద్రాచలం పట్టణంలోని రూపా స్కూలు లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు జీవన ఉపాధి కొరకు రూ. 2,లక్షల విలువగల 12 పుష్ కార్ట్స్ (తోపుడు బండ్లు) పంపిణి కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి దాతలు లబ్దిదారులకు అందచేయటం జరింది .రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షురాలు శ్రీమహాలక్ష్మి మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ రోటరీ క్లబ్ మొయినాబాద్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్ పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు,మునికేశవ్,రఫీ, మధు, అజయ్ కుమార్ తెలుగుదేశం అధినేత,అజీమ్ చలపతి, శ్రీధర్ రెడ్డి, సాంబశివరావు, బందు నరసింహ రావు, చైతన్య, పాషా , ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం...**

**- ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు**




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )- విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడీల పట్ల ఆసక్తి పెంచేందుకు విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతో దో హదపడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణ (ఎస్ఏటీఎస్) సహకారంతో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో మే 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా పాల్వంచలోని శ్రీనివాసకాలనీలో ఉన్న మినీ స్టేడియంలో జరిగిన ముగింపు వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మె ళవకులు వారికి భవిష్యత్తులో ఎంతో ఉపయోదపడతాయన్నారు. ఇంతటితోనే ఆపివేయకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచిపేరు తేవాలని. భవిష్యత్తులో అత్యున్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మినీ స్టేడియంలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని పంచాయతీరాజ్ ఈఈ, డీవైఎస్వోలను కలెక్టర్ ఆదేశించారు. ఖేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్ను సందర్శించి పిల్లల ఆర్చరీ నైపుణ్యాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్ , డీవైఎస్వో పరంధామరెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**- జండా ఎగరవేసిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-అనేకమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఇల్లందు మున్సిపల్ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురపాలక అధ్యక్షులు దమ్మలపాటి వెంకటేశ్వరరావు పథకావిష్కరణ గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాల ఫలితం, మరెందరో అమరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలు పూర్తి చేసుకుని మరో దశాబ్దంలో అడుగుపెడుతున్న వేళ పట్టణ ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి , 24 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణియులు ఉద్యమ అనంతరమే తెలంగాణ పోరాటం మరింత పదునెక్కింది







**-సింగరేణి ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు -2024 ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ ఎన్.బలరామ్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఈ,ఎం) డి.సత్య నారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేసి, సింగరేణి ప్రధాన కార్యాలయము ముందు గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో అమరులైన తెలంగాణ వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సంస్థ ప్రగతికి ప్రతి నిత్యం తమ వార్తల ద్వారా తగిన గుర్తింపును, ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పాల్గొంటున్న అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్ర ప్రజలందరితో పాటు సింగరేణి కార్మికులు కూడా సకల జనుల సమ్మెలో పాల్గొని తమవంతు సంఘీభావ పోరాటం చేశారన్నారు. వాస్తవానికి సింగరేణి కార్మికులు ఉద్యమంలో పాల్గొన్న తర్వాతనే తెలంగాణ పోరాటం మరింత పదునెక్కిందని, ఉధృతమయిందని సకల జనుల పోరాటం విజయవంతమైయిందన్నారు.

సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి, దేశంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలపడానికి మనందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశంలో సంస్థ అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకు పోతోందని తెలిపారు. ఈ మార్చి నెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించిందని తెలిపారు. అలాగే సింగరేణి చరిత్రలో అత్యధికంగా 37,500 కోట్ల రూపాయలు టర్నోవర్ను గడించి సరికొత్త రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇంతటి ఘనమైన విజయాన్ని అందించిన యావన్మంది సింగరేణీయులకు, అధికారులకు, ఉద్యోగులకు, వారికి సహకరించిన కుటుంబసభ్యులకు, యూనియన్ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. క్రమ శిక్షణ తో రక్షణ తో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను ఛేదించుటలో విశేష కృషి సల్పిన ఒల్లసాని నవనీత, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, ఎస్టేట్స్ డిపార్ట్మెంట్, బెల్లంపల్లి ఏరియా,మన్నెపల్లి శేఖర్, సర్వే ఆఫీసర్, ఆర్కే-ఓసిపి, మందమర్రి ఏరియా, కోజ వెంకట రాము, డివై.ఎస్ఈ(ఎస్ఎంఎంసి), ఆర్కే-7 ఇంక్లయిన్, శ్రీరాంపుర్ ఏరియా, గరిమెళ్ళ శివ ప్రసాద్ఎస్ఈ(సివిల్), ఎస్టిపిపి, నాంపల్లి జగన్ మోహన్ , ఫిట్టర్, ఏరియా వర్క్ షాప్ , ఆర్జి-1 ఏరియా, బి.చంద్రశేఖర్, ఎస్ఈ(ఈ, ఎం), వకీల్ పల్లి, ఆర్జి-%××% ఏరియా, దండు రాములు, డివై.మేనేజర్, ఓసిపి 1, ఆర్జి-%×××% ఏరియా, పట్టేలా రఘు వంశీ, ఈఈ(ఈ, ఎం) , అడ్రియాల ప్రాజెక్ట్, కుంట కుమార స్వామి, ఎస్డిఎల్ ఆపరేటర్ కేటికే-1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, అమర్లపూడి రామదాసు, డివై.ఎస్ఈ(ఈ,ఎం), పికే ఓసి, మణుగూరు ఏరియా, అరేం వెంకటేశ్వర్లు, డివై.మేనేజర్,జేకే-5 ఓసి, ఇల్లందు ఏరియా, భానోత్ అశోక్, ఈపి ఆపరేటర్, జేవిఆర్ఓసి-%××%, కొత్తగూడెం ఏరియా, వై.లక్ష్మినారాయణ, ఎంవి డ్రైవర్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, కార్పొరేట్ లను ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. అనంతరం సింగరేణి నర్సింగ్ కళాశాల, సెంట్రల్ వర్క్ షాప్ సింగరేణి సేవా మహిళలు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(సెక్యూరిటీ) / జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి(ఎఫ్ఏసి) బిఆర్.ధీక్షితులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిధులుగా డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్,పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీ బలరామ్ ను సన్మానించిన పల్లపోతు సాయిబాబా



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు జాతీయస్థాయి ట్రిపుల్ ఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ అవార్డు 2024 ను ప్రకటించారు. ఈ సందర్భంగా యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ తరుపున జనరల్ సెక్రటరీ, పల్లపోతు సాయిబాబా ఛైర్మన్ బలరామును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య స్థానిక ఉద్యమకారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అశువులు బాసిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మను ప్రజలు దేవతల పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షత వహించగా 120 మంది ఉద్యమకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జానీ, కౌన్సిలర్ లు, ఉద్యమ నాయకులు ఎండి కాజా పాషా, మడుగు సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియాలో తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం ఏరియాలో 10వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8.15గంటలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ నుండి అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ మొదటిగా ప్రారంభించడం జరిగింది అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ తల్లికి, డా.బిఆర్ అంబేద్కర్ , ప్రొ.జయశంకర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి అలంకరించారు. అంతకు ముందు గనులపై , డిపార్ట్మెంట్లలో పిఓలు, ఏజెంట్, మైన్/డిపార్ట్మెంట్ అధిపతులు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సి,ఎండి ఎన్. బలరాం దిశా నిర్దేశానుసారం మన రాష్ట్రంలోనే మన సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. అలాగే ప్రగతివనంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. అదే విధంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన తంగేళ్లపల్లి రమేష్, ఫిట్టర్, ఆర్.సి.హెచ్.పి ని సన్మానించడం జరిగింది. అలాగే సెంట్రల్ ఫంక్షన్ కార్పొరేట్ నందు ఉత్తమ ఉద్యోగిగా బానోత్ అశోక్ కుమార్, ఏపీ ఆపరేటర్ జే.వి.ఆర్.ఓ.సి.ని సంస్థ ఛైర్మన్ చే సన్మానం జరుగునని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, బి.రవీందర్, ఏం. శ్రీ రమేష్, బి.శివకేశవరావు, ఎస్.సదానందం, ఎన్ యోహాను, ఏం శ్రవణ్ కుమార్, ఎం మురళి, జి. సంఘమిత్ర, బి.తౌరియా, అనంతరామయ్య, వి శ్రీనివాస్, సేవా సెక్రటరీలు ఇతర అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు







భద్రాచలం,సూర్య(మేజర్‌న్యూస్) – భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార మండల కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి తమ్మళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో పోరాటాలతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ చలువతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ఏర్పడిన సందర్భంలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ పాదాలకు నమస్కరించి తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పొగిడిన రోజులు మర్చిపోయి కెసిఆర్ స్వయంగా దశాబ్ది ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపితే అహంకారంతో ఈ కార్యక్రమంలో మేము పాల్గొనము అని చెప్పడం తెలంగాణ సమాజాన్ని అవమానపరచడమే అని అన్నారు. ఈనాడు పెద్దపెద్ద మాటలు చెప్పే ఎక్కడ ఉన్నాడు ఎల్బీనగర్ చౌరస్తాలో పోసుకోవడానికి పెట్రోల్ దొరికిన మీ అల్లుడికి అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదు అని అన్నారు మీరు ఈ పదేళ్ల కాలంలో ఉస్మానియా యూనివర్సిటీకి ఏనాడైనా వెళ్లారా ఎందుకు వెళ్లలేకపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు, సినియర్ నాయకులు తుమ్మల. వెంకటేశ్వర్లు(టి వి),బంధం. శ్రీనివాస్, సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు గర్నేపల్లి. అశోక్,సేవాదళ్ భద్రాచలం మండల అధ్యక్షులు శీలం. రామ్మోహన్ రెడ్డి, శేషు, మాధవరావు, వివిఎస్ సింగ్,మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పందల.సరిత, వాషిమా హసీనా జయ, ఉష, జయ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దమ్మపేట మోటార్స్ యూనియన్ అధ్యక్షుడిగా చింతల చెర్వు ఏసుదాస్...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల మోటార్స్ యూనియన్ సభ్యుల సమావేశం మండల కేంద్రంలో ఆ యూనియన్ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షుడిగా సి హెచ్ ఏసుదాస్, ఉపాధ్యక్షుడిగా లోకేష్, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కార్యదర్శి గా యార్లగడ్డ మణికంఠ, కోశాధికారి గా పాండురంగచారీ ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మోటార్స్ మెకానిక్ ల సమస్యల గురించి చర్చించారు. ఈ క్రమంలోనే నూతన అధ్యక్షుడు ఏసుదాస్ మాట్లాడుతూ యూనియన్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, మండలపల్లి వర్కర్స్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని గొందిగూడెం గ్రామ వాస్తవ్యులు కందుల శ్రీనివాసరావు కుమారుడు సాయిచైతన్య – స్పందన ల వివాహ వేడుకల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు షరీఫ్,గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి,అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓనీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ఇప్పల సింగారం గ్రామంలో పొదిలి కిరణ్ – విజయలక్ష్మి దంపతుల కుమార్తె ప్రశాంతి ఓనీల అలంకరణ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పాతూరు వెంకన్న, పాల్వంచ శీను, పాల్వంచ సుజాత, ఆర్ఎంపీ డాక్టర్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో పివికె 5షాఫ్ట్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఆఫీస్,కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ ఆఫీస్ లలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది బలిదానాల ఫలితంగా కెసిఆర్ అకుంఠిత దీక్ష వల్ల ఎప్పటికప్పుడు ఉద్యమ పందాన్ని మార్చుతు ఢిల్లీ మెడలు వంచడం వలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సింగరేణి కార్మికులు విరోచితంగా పోరాడారని, 35రోజులు సకలజనుల సమ్మెతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో అనేక ప్రయోజనాలు కార్మికులకు అందించారన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ చెల్లించకుండా ఉండే విధంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేపించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. తెలంగాణ ఇంక్రిమెంట్ కారుణ్య నియామకాలు తో పాటు అనేక రకాలుగా సింగరేణి ఉద్యోగులు లబ్ది పొందారని తెలిపారు. మళ్లీ నేడు సింగరేణి పరిరక్షణ కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్క కార్మికుడు సింగరేణి పరిరక్షణకై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ వీరభద్రం, కొత్తగూడెం ఏరియా ఇన్చార్జి గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా ఇన్చార్జి తుమ్మ శ్రీనివాస్, సూరిబాబు, తోగరా రాజశేఖర్, సంజీవరావు, గౌస్, మొయినుద్దీన్, కాజాభక్ష, షమ్మీ, షరీఫ్, సూరజ్, సూర్యనారాయణ, శివ, శ్రీనివాస్, లచ్చిరాం, చంద్రయ్య,మహేష్, రాము, రాజయ్య టీబీజీకేఎస్ బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తృణపాయంగా ప్రాణాలను అర్పించిన అమర వీరులకు బి ఆర్ ఎస్ మణుగూరు మండల మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోమణుగూరు మండల జేఏసీ కన్వీనర్ వలసల రామారావు, బీజేపీ పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్ పున్నం బిక్షపతి. ఉద్యమ నాయకులు దుస్తా సమ్మయ్య , రుద్ర నాగరాజు నాగుల్ మీరా.రాబిన్ కుమార్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కిన్నెర కళ్యాణ మండపం లో ఖాదర్ బాబా వాచ్ కో యజమాని అజీజ్ ఖాన్ కూతురు వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పెళ్లి కుమారుడికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



– ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఎగరవేసిన ఆయా శాఖల అధికారులు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర 10వ అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బి అశోక్, బెండలాపాడు గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా, పశువైద్యశాలలో డాక్టర్ సీతారాం, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా స్పెషల్ ఆఫీసర్లు, జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.



## సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఇబ్రహీం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి అఖిల భారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ని ప్రజలు ఎన్నటికీ మరువ వద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, నాయకులు ఈశ్వర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, కాంగ్రెస్ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, మేదరి నిర్మల, బత్తుల చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణత్యాగాల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఎందరో విద్యార్థుల ప్రాణత్యాగాల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని సీపీఐ జిల్లా నాయకులు సభ్యుడు గుగులోత్ రాంచందర్ నాయర్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి తెలంగాణ సాధన కోసం అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నేటి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏఐటీయూసీ మండల నాయకులు ఎద్దు భాస్కర్, గుగులోత్ శీను, ఇస్లావతు రవీందర్, ల లక్ష్మణ్ సతీష్, కోటేష్ ,బాలు, సోనీ, అరుణ, విజయశాంతి యువరాజు, అవంతిక, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామవరం కాంగ్రెస్ కార్యాలయం లో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ అని, వారందరిని గుర్తుచేసుకొని ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. తొలి మలి దశ ఉద్యమాలలో ,సకలజనుల సమ్మె కాలంలో ఈ ప్రాంతంలో ఉన్న కార్మికుల , యువజన విద్యార్థుల పాత్ర అమోఘం అని అన్నారు. 2010 జనవరి 26 రుద్రంపూర్ టు భద్రాచలం 76 మందితో రుద్రంపూర్ లో ఉన్న అన్ని పార్టీల నాయకులతో “భద్రాది దేవుడు తెలంగాణ దేవుడని’ తెలంగాణ ఇవ్వాలని రాముడికి వినతి పత్రం ఇవ్వడానికి పాదయాత్ర గా వెళ్లడం జరిగిందని గుర్తు చేసుకోవడం జరిగింది. అదేవిధంగాఅందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు జానీ పాషా, ఎస్.కె హుస్సేన్, హరి సింగ్, సత్య రాజు, నారాయణ, రెడ్డి శ్రీను, ఎస్కే లాల్ మొహమ్మద్, బోలా సింగ్, సారంగపాణి, ఆయుబ్, బాబు, ఏం కొమరయ్య, శ్రీనివాస్ నాయక్, రాహుల్ రెడ్డి , బి నాగరాజు, అబ్బాస్ అలీ ఎండి, మోహన్, జి రేవంత్, గణేష్, జి కుమార్, మహిళా సభ్యురాలు వాలి ,యూనియన్ నాయకులు గోపి కుమార్ స్వామి, పోశం శ్రీనివాస్ , రంగినేని వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ అకాల మరణం కుటుంబానికి తీరని లోటు..

–ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్

వడదెబ్బకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు మృతి బాధాకరం




కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ తిలక్ నగర్ గ్రామ నివాసి అంతడుపుల శంకర్ మరణ వార్త తెలుసుకొని వారి నివాసానికి ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ చేరుకొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుడిగా కార్పెంటర్గా విధులు కొనసాగిస్తున్నాడు. తాను గురువారం విధుల్లో భాగంగా వెళు తుండగా వడదెబ్బ తగిలి కుప్పకూలిపోవడం జరిగింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సింగరేణి మెయిన్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అనంతరం ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించడం జరిగిందన్నారు. శనివారం ఉదయం వారు అనుకోని రీతిగా మృతి చెందడం జరిగిందని తెలిపారు. శంకర్ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటామని శంకర్ కుమారుడు మాజీ వార్డు నెంబర్ అంతడుపుల శివకుమార్ ను ఓదార్చి భరోసా కల్పించారు. ఆదివారం మాయాబజార్ ల నిర్వహించిన అంతక్రియలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పలువురు యూనియన్ నాయకులు అధికారులు,పాల్గొని నివాళులర్పించారు.

## సైనికుడు ఎక్రముద్దీన్ ని సన్మానించిన ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ గ్రామ నివాసి అయినా రుద్రంపూర్ జడ్పీ స్కూల్ విద్యార్థి ఎక్రముద్దీన్ గత 30 సంవత్సరాలు దేశ రక్షణ రంగంలో సైనికునిగా సేవలందించి మే 31 న పదవి విరమణ చేయడం జరిగినది. సైనిక వృత్తిలో ఉండి రిటైర్మెంట్ తీసుకోని రుద్రంపూర్ కు వచ్చిన సందర్భంగా జడ్పీస్కూల్ మేట్స్, ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఏం డి రజాక్ ,ఎక్రముద్దీన్ ని శాల్వ పూల దండలు లతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆ రోజులలో రుద్రంపూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నుండి ఆర్మీ కి వెళ్ళడం ధైర్యంతో కూడిన విషయమని, స్కూల్ నుంచి ఆర్మీ కెళ్ళిన మొదటి వ్యక్తిగా కొనియాడుతూ, ఎక్రముద్దీన్ కు జడ్పీ స్కూల్ అతని క్లాస్మేట్స్, మిత్రులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్రముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ రోజున నన్ను సత్కరించడం మహాభాగ్యంగా భావిస్తూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమం లో చిలక రాజయ్య,చంద్రశేఖర్, నర్సింగ రావు ఏ. శ్రీనివాస్, డేవిడ్ రాజు, శేషంరాజు, ఆంజనేయులు, జి. శ్రీనివాస్, కృపాల్, సాయిరాజ్, రమేష్, రవి ఏఐటియుసి సీనియర్ నాయకులు సుదర్శన్, భీముడు,తదితరులు పాల్గొన్నారు.



## జీఎంను సన్మానించిన బిఎంఎస్ నాయకులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్న్యూస్) – సింగరేణి జీఎం పర్సనల్ గా పదవి విరమణ చేసిన బి హనుమంతరావుని బిఎంఎస్ ఆధ్వర్యంలో బిఎంఎస్ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి పి మధవ నాయక్, ఎస్ సిఎంకేఎస్ ప్రధాన కార్యదర్శి టీ. ఎస్. పవన్ కుమార్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, కార్పొరేట్ కార్యదర్శి ఉట్ల గణేష్, కాత్తగూడెం ఏరియా ట్రేసర్ కాసర్ల మోహన్, నరేందర్, సుందర్, మోహన్ , రాంసింగ్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఐ నాగేశ్వరావు, కేంద్ర ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజు, ఎంఆర్సీలో నోడల్ అధికారి దామాల పుల్లయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మధుబాబు పతాకావిష్కరణ గావించారు. నాటి తెలంగాణా ఉద్యోగ జేఏసీ నేత, అధ్యాపకుడు నాగేందర్ ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. నాటి పోరాట స్పూర్తి నేటి యువతకు మార్గదర్శకమన్నారు.


## గణంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..



కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్).. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం గణంగా నిర్వహించారు. తెలంగాణ ఏర్పాటై 10 సమత్సరాలు కావడంతో ఈ సందర్భంగా ప్రభుత్వ సెక్టర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గోసు.మధు మూవివెన్నెల జెండాను ఎగురవేయగా,తహశీల్దార్ కార్యాలయంలో తఫజల్ హుస్సేన్ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అమరుల త్యాగాల ద్వారా తెలంగాణ ను సాధించుకున్నమని గుర్తు చేశారు. మండలంలోని 27 గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన జెండాలను ప్రత్యేకాధికారులు జెండాలను ఎగురవేసి మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రోజారాణి,శ్రీకాంత్,డిప్యూటీ తహసీల్దార్ రాగం.ఎర్రయ్య, ఆర్ ఐ తిప్పర్తి.అశోక్,సూపరడెంట్ రవికుమార్,సర్వేర్ వెంకటరత్నం,విజయ్,వెంకటకృష్ణ,మాదార్, ఎంపిటిసి సభ్యులు అనుమోలు.కృష్ణార్జున్ రావు,బూర.ప్రసాద్,ఎస్కె.మౌలానా,ఎపిఓ అమ్మాజాను,ఈ సి సునీల్,రాజన్,ఖాసీం పాల్గొన్నారు.

## గ్రామ దీపికపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

### -గ్రామ పంచాయతీ కార్యదర్శికి సవాళ్ళు విసిరిన గ్రామ దీపిక



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- ముదిగొండ మండలం వల్లభి గ్రామం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ దీపిక ఎందుకు హాజరు కాలేదని వివరణ అడిగిన పంచాయతీ కార్యదర్శి కి నన్ను ఎవరు ఏమి చేయలేరు. నేను ఎందుకు రావాలి అని ఏం చేసుకుంటారో చేసుకోండని, అవమాన పరిచి అవహేళన చేస్తుంది. గ్రామ దీపిక పై కార్యదర్శి, గ్రామస్తులు, కలిసి మండల అధికారులు ఎపియం కి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినారు.

## నిత్య వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

### – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
### – వరంగల్ క్రాస్ రోడ్‌లో మహాదేవ్ ఫిట్నెస్ & జిమ్ సెంటర్ ప్రారంభం





ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

నిత్య వ్యాయామంతో సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని సెంట్రల్ బ్యాంక్ పైన ఏర్పాటు చేసిన నూతన మహదేవ్ ఫిట్నెస్ & జిమ్ ను ఎస్సై రామారావు తో కలిసి రిబ్బన కట్ చేసి ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రస్తుత సాంకేతిక యుగంలో పని బిజీలో పడి జంక్ ఫుడ్లను తింటూ అనారోగ్యం బారిన పడుతూ అనేక సమస్యలతో బాధపడుతున్నారన్నారు . దీనికి ప్రధాన కారణం శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడమేనన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు వ్యాయామం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చు అన్నారు. జిమ్ ఏర్పాటుచేసిన నిర్వాహకుడు సల్లూరి పృధ్విని అభినందించారు . అనంతరం రూరల్ ఎస్ఐ. రామారావు, సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్లు అక్కడి పరికరాలతో వ్యాయామం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు వెంపటి రాము , కాంగ్రెస్ మండల నాయకులు వెంపటి రవి, బిజెపి పార్టీ నాయకులు సున్నా రవి కుమార్, రైసింగ్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్,అక్రం( చోటు), సల్లూరి ఉదయ్, బుద్ధి విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లో రూ.84 వేలు రికవరికి ఆదేశాలు

### -ఈజీఎస్ లో రూ.7.62 కోట్లు పనులు
### -పంచాయతీరాజ్ లో రూ.5.67 కోట్లు పనులు
### -సామాజిక తనిఖీ లో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరిష



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో తప్పులకు సంబంధించిన రూ.84,357 లను రికవరీ చేయాలని డీఆర్డీఓ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 15 వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభలో పలు విషయంలో తప్పు పట్టారు.32 గ్రామపంచాయతీ లో 1-4-23 నుంచి 31-03-24 వరకు చేపట్టిన ఈజీఎస్ పనుల కు సంబంధించిన అడిట్ ను నిర్వహించారు.మస్టర్లు వేయటంతో పాటు వివిధ తప్పుల వలన ఈజీఎస్ పనులకు -సంబంధించి రూ.43 వేలు జరిమానాలను అదేశించారు.అదే విధంగా రూ.40.357 లను ఫీల్డ్ అసిసెంట్,టెక్నికల్ అసిసెంట్ ల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శిరీష మాట్లాడుతూ మండలంలోని 32 పంచాయతీలలో ఉపాధి పథకంలో 956 పనులకు సంబంధించి 7.62 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా 160 పనులకు సంబంధించి 5.67 కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ గ్రామ సభలో ఏపీ డి శ్రీదేవి, నేలకొండపల్లి ఎంపీడీవో ఎం ఎర్రయ్య, ఈజిఎస్ ఏపీవో ఆర్ సునీత,ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ మన్నె. ఉషా శారద,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై వి. వెంకటేష్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి కొండూరి. విజయ భాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయి 11 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజల జీవితాల్లో కాంతులు నింపి తమకు తాము ప్రాణత్యాగం చేసుకుని బంగారు తెలంగాణకు పూల బాటలు వేసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు కన్న కలలు నెరవారాలని వారు అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎంఈఓకార్యాలయంలో ఎంఈఓ ప్రభాకర్, బనిగండ్లపాడు పీహెచ్సీలో డాక్టర్ శశి పూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి,వేణు, ఆర్ఐలు రవికుమార్, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 3 జూన్ 2024

# కామేపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాణోత్ సునీత రామదాస్ జాతీయ జెండాను ఎగరవేశారు.స్థానిక పి హెచ్ సి లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిణి బి తారా దేవి, వెలుగు ఆఫీస్ లో ఏపీఎం కట్టా సురేందర్, స్థానిక గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు లలితకుమారి, కొత్త లింగాల విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏ డి ఏ వై ఆనంద్ కుమార్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ సుధాకర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి కామేపల్లి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి జె విద్యాసాగర్ ,కొత్త లింగాల విద్యుత్ సబ్ డివిజన్ ఆఫీస్ లో ఏ డి ఏ ఆనంద్ కుమార్ విద్యుత్ శాఖ అకౌంట్స్ కార్యాలయంలో అకౌంట్ ఆఫీసర్ రాజ నరసింహారావు,జాతీయ జెండాలను ఎగరవేశారు. పలు గ్రామపంచాయతీలు వివిధ పాఠశాలల్లో పలు ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో జడ్పిటిసి సభ్యులు భానోత్ ప్రవీణ్ కుమార్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,ఎంపీడీవో రవీందర్, ఆసుపత్రి డాక్టర్ శిరీష, లింగాల సబ్ స్టేషన్ ఏ ఈ శ్రీనివాసులు, ఆర్ ఐ సక్రు, ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీ రాణీ తదితరులు పాల్గొన్నారు.







# తుమ్మల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

స్థానిక తుమ్మల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ తొలిదశ ఉద్యమ కారులచే జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులైన ఆర్వపల్లి విద్యాసాగర్ , సుధాకర్,గులాం జాఫర్, పొదిల వెంకటేశ్వర్లు,గట్టు రామ్మోహన్, కూతురు వీరన్న, అన్నబత్తుల అజయ్,జహీర్ అలీ లను శాలువా కప్పి సన్మాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గత ఉద్యమ స్ఫూర్తి సంబంధించిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ అనంతరం,తెలంగాణ ఉద్యమకారులను గుర్తు చేసుకున్నారు..తెలంగాణ ఆవిర్భావంలో ముఖ్య పాత్ర వహించిన తొలిదశ మలిదశ ఉద్యమకారులను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ నాయకులు ప్రజాప్రతినిధులు కొనియాడారు..

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , నగర మేయర్ పునకొల్లు నీరజ ,బాలసాని లక్ష్మీనారాయణ , జావేద్ ,వడ్డేబోయిన నరసింహారావు గుత్తా వెంకటేశ్వరరావు ,మిక్కిలినేని మంజుల-నరేందర్ దొబ్బల సౌజన్య ఊరుకొండ చంద్రిక ,సీతక్క, బాలగం గాథర్ తిలక్ కార్పొరేటర్లు కమర్తపు మురళి మలిదు జగన్ , మడురి ప్రసాద్,ఆళ్ల అంజిరెడ్డి కొప్పెర ఉపేందర్ గారు,గజ్జల వెంకన్న,పల్లెబోయిన భారతి- చంద్రయ్య తుంపాల కృష్ణమోహన్,బాణాల లక్ష్మణ్, ఏలూరు వెంకటేశ్వర్లు,చోటే బాబా మాదురి సైదారావు,పాలకుర్తి నాగేశ్వరరావు,ప్రతాపరెడ్డి మామిళ్ళపల్లి రాంబాబు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ కార్యకర్తలు అభిమానులు..





# ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ,ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. పలు సోసైటీ కార్యాలయాలలో చైర్మన్లు కార్యక్రమం ను చేపట్టారు. పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు జెండా ను ఎగురవేశారు. భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు.పదో తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొన్నగాని శ్రీనివాస్,తెల్లగొర్ల లింగస్వామి,రేలా నరసింహారెడ్డి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.పైనంపల్లి సోసైటీ కార్యాలయంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు.

# నేడు నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం ,సూర్య బ్యూరో:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేలకొండపల్లి మండలంలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొత్తకొత్తూరు, మంగాపురం తండా, రాయిగూడెం, అప్పలనర్సింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం, చెర్వు మాదారం, రాజారాం పేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు వారి వినతులను నేరుగా మంత్రి పొంగులేటికి అందజేయవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు

## - అర్పించిన కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ శుభాకాంక్షలు తెలియజేశారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3 లో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన అవకాశాన్ని నీళ్లు నిధులు నియామకాలు నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు .తెలంగాణ రాష్ట్ర ఏర్పాట్లు మాదిగలు కీలక పాత్ర పోషించారని వచ్చిన తెలంగాణలో గడిచిన 10 ఏళ్లలో మాదిగ మాదిగ ఉపకులాలకు గత ప్రభుత్వం విద్య ఉద్యోగం రాజకీయ రంగాలలో అవకాశాలు కల్పించకుండా అణిచివేతకు గురిచేసిందని తెలంగాణలో అతిపెద్ద జనాభా కలిగిన కులం మాదిగ కులం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ అమరవీరుల కుటుంబాల ఆదుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున 250 గజాల ఇంటి స్థలం తో పాటు వారికి నామినేట్ పద లు ఇవ్వాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కల కృష్ణ మాదిగ బిక్షం నాయక్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి..



**కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)**

జనగామ జిల్లా కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ పేరు పెట్టాలని రజక వృత్తి దారులసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అన్నారపు.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాకేష్ అధ్యక్షతన వృత్తి దారుల సమావేశాన్ని తనికెళ్ల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అన్నారపు మాట్లాడుతూ...అన్నాడు పరిపాలిస్తున్న నిజం ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాటం చేసిన ఐలమ్మ జనగామ ప్రాంతం ప్రజలు ధోరలచేతుల్లో బందీగా బ్రతుకుతు బాంఛాన్ దొర అంటూ రాపాక.రామచంద్ర రెడ్డి కాళ్ళముందు బ్రతుకుతూ మగ్గుతున్న వారి విముక్తికోసం చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేసి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి తన జీవితాన్ని త్యాగం చేసిందని గుర్తు చేశారు.అలాంటి త్యాగాల గడ్డయిన జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని,రజక సొసైటీల అభివృద్ధి కోసం రూ30 లక్షలు కేటాయించాలని,ప్రభుత్వ సెక్టార్ లలో ఉన్న పోస్టులలో దోబీగా పనిచేసే వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు అన్నారపు. కొటేశ్వరావు,నరసింహారావు,కనగంటి.మురళి,రవితేజ,అశోక్,కృష్ణప్రసాద్,కొత్తపల్లి.వీరభద్రం పాల్గొన్నారు.

# పోడు పొలాలకు రోడ్డు మార్గం ఏర్పాటు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెనుబల్లి మండ లం పార్థసారథి పురం గ్రామంలో పోడు భూముల్లోకి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు. గతంలోదారి లేకపోవడంతో పోడు భూముల్లోకి సాగు దారులు వెళ్ళేందుకు ఇబ్బందులకు గురైయ్యారు.50 అడుగుల వెడల్పుతో రోడ్డును ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిమట విశ్వనాధం తెలిపారు. రోడ్డు మార్గం ఏర్పాటు చేయడంతో పోడు రైతులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోడు రైతులు కుంజా రాములు, వీరస్వామి, చిన్న రాజులు, బాబు, నరసమ్మ నాగేశ్వరావు, శకుంతల పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన ముదిగొండ

## -ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముది గొండ తహశీల్దార్ కార్యాల యంలో ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రజానీకానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, మండల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - సిపిఎం నాయకులు చలమాల విఠల్రావు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులకు భరోసా కల్పించాలని ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తుల తక్షణమే పరిష్కారం చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. పెనుబల్లి విఎం బంజర్ చలమాల సూర్యనారాయణ భవనంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ కౌలు రైతులకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే భరోసాను కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన, పట్టాదారు కలిగి రైతులతో ఎలాంటి సంబంధం లేకుండా కౌలు రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారని, కౌలు రైతుల సమస్యలపై సమగ్ర విధాన రూపొందించాలని, పంట విక్రయాల్లో కౌలు గుర్తింపు కార్డులు అర్హత పత్రాలు పరిగణలో తీసుకోవాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని, ధరణి పోర్టల్ లో జరిగిన అవకతవక్కలపై సమగ్ర విచారణ జరిపి పెండింగ్లో ఉన్న కేసులను తక్షణమే పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి సన్నకారు, చిన్న కారు, రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గాయం తిరుపతిరావు, తడకమళ్ళ చిరంజీవి, నల్లమల్ల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, పోటు రాజారావు, కందే సత్యం, బొమ్మ కంటి కృష్ణారావు, నాగేశ్వరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు బెజవాడ శేష సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించినారు



వైరా.సూర్యమేజర్ న్యూస్:
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పదేళ్లు కావస్తుంది తల్లి సోనియా గాంధీ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ఎనలేని కృషిచేసి తెలంగాణ కలను సాకారం చేసిన శ్రీమతి సోనియా గాంధీ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ తల్లి ఆశీస్సులతో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు కావడం జరిగింది వారి రుణం తీర్చుకున్న తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేసిన తెలంగాణలో ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం పోరాడి కొట్లాడి పార్లమెంట్ తలుపులు మూసి తెలంగాణ బిల్లు పాస్ చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ప్రజల కలను సాకారం చేసుకోవడానికి ఈరోజు కొలువుదీరిన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అందించడంలో రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తూ తెలంగాణ కోసం అమరులైన వారి త్యాగానికి గుర్తుగా రాష్ట్ర అభివృద్ధిని అంచలంచలుగా నిర్వహిస్తామని తెలంగాణ ఆవిర్భావ రోజున రాష్ట్ర నాయకత్వం హామీ ఇస్తుంది అని కొనయాడినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, పెద్దపోలు లక్ష్మయ్య, బత్తుల శీను, బండారు నాగరాజు, తోటకూర గోపి, దురిశెట్టి నరసింహారావు, వేముల కుమార్, బండారు వెంకటరావు, కొమరనేని కిరణ్, కన్నెగంటి మధు, అంబరపుడి రామకృష్ణ, పాగోలు ఉన్న హరీష్, వెంపటి రంగా, కంభంపాటి సత్యనారాయణ, జొంజునూరి నాగరాజు, కన్నగంటి శ్రీను, తెళ్ళూరి వీరయ్య, కంచ రవి, షేక్ ఖమ్మం మీరా, రాచకొండ సాయి, దంతాల నరేష్, తొక్క బాబు, షేక్ మీరా, బత్తుల తిరుపతిరావు, అరేఖ్య బాబు, వైకుంఠం, మరికంటి గోపి, పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది.... తెచ్చింది కాంగ్రెస్సే..!

- అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం
- బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నింటిని సాకారం చేస్తాం...
- అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు

సూర్య బ్యూరో ఖమ్మం ) కూసుమంచి న్యూస్:
తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



